Reg. No. 1118 315691 దినపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 26-7-43 No. 97

కాంగ్రెసు ఆదర్శాన్ని మనం అనుసరించాలి

జస్టిసుపార్టీ పెద్దలకు సర్. పాత్రో సలహా

'జాతీయైక్యతను విస్మరించరాదు'

పార్టీ పునర్నిర్మాణావసరము

మద్రాసు, జూలై 26:—

జస్టిసుపార్టీ ప్రముఖుల సభ నిన్న సాయంకాలము సై. యం. ఐ. ఎ. భవనములందు సర్ ఎ. పి. పాత్రో (పార్టీ ఉపాధ్యక్షులు) గారి అధ్యక్షతను సమావేశమయ్యెను. సుమారు 80 నుండి పభ్భులు వచ్చిరి. వారిలో 36 మంది కార్యనిర్వాహక సభ్యులు, 20 మంది నగరములో ప్రతినిధులు, యితరులు జయట్ జిల్లావారు. పార్టీ నాయకుడు ఇ. వి. రామస్వామినాయకరు గారు జబ్బుగ నున్నందున యీరు రోజుల క్రిందటనే మదనపల్లి విడిచిపోయిరి.

సర్ పాత్రోగారు ప్రారంభోపన్యాసమునందు, జస్టిసుపార్టి మహాసభ చాలకాలమునుండి జరుగలేదనియు కార్యకర్తల మీటింగ్లు క్రిందట రాజీనామా జస్టిస్ శివశాస్త్రిగారు ఎన్నుకోబడలేదనియు, ఏడాదినుండి యీ పార్టీ పనిచేయలేదని చెప్పవచ్చునియు, కార్యనిర్వాహకవర్గమే యీ స్థితికి బాధ్యతను వహించవలెనియు, యిపుడయిన గడచినదేదో మరచి అందరు కలసి పనిచేయాలని కోరిరి.

బి. వి. రామస్వామినాయుడు (రామ్నాడు) సభకు సందేశమంపుచు బ్రిటిషువారికి ఎట్టి మరణములేక దాసోహం అని ప్రకటనం చేయుటచేతను జాయకుల యిష్టానుసారం వారికి కార్యార్థం పార్టి విధానం మారుస్తు వుండుటచేతను యిట్టి హీనస్థితికి యీ పార్టీ వచ్చిందనిని. ఇపుడైన స్వష్టమైన రాజకీయాదర్శములు నిర్ణయించుకొని సాంఘిక విషయాలు యితరులకు విడిచిపెట్టినచో పార్టీ జీవనపడగలదు. ఉద్యోగార్థులేని వృద్ధులు అనుదర్శకులను జాయకవర్గంగా నెంచుకొని పనిచేయాలని సూచించిరి. బి. రామచంద్రారెడ్డి, కె. ఆర్. కె. వల్లభ్ గంటెట్టిగార్లుకూడ సందేశాలంపిరి.

సి. బాలసుబ్రహ్మణ్యంగారు రుపన్యాసకర్తలు నాయకులు మరుగున పనిచేయించుటకు పార్టీలో క్రొత్త ఉత్సాహం కలిగించాలనిరి. తరువాత జరిగిన చర్చలో మిర్జాపురం రాజాగారు, సి. వి. కృష్ణయ్య చౌదరిగారు, కె. సి. సుబ్రహ్మణ్యం కెట్టిగారు, రంగరామానుజంగారు పాల్గొనిరి.

తీర్మానాలు

త్వరలో పార్టీమహాసభ జరిపించాలని తీర్మానింపబడెను. రాయలసీమ మలబారు ప్రజలు రుపస్థితి కి సానుభూతి తెలుపుచు ఆదటివారి సహాయార్థి ప్రతిజ్ఞ చేయవలెనని కోరుచు తీర్మానము గావించబడెను.

అంతరసమస్య చాల భయంకరంగా నుందనియు, సరకు దాచుకొనే వారికైన, అధికలాభాలు తీసే వారికైన చర్య తీసుకోవలెనియు, తీర్మానించబడెను.

కార్యనిర్వాహకవర్గ సభ ఆగస్టులో జరపాలని నాయకుని కోరుచు తీర్మానించిరి.

బలమత్య సమవసరము

సర్ ఎ. పి. పాత్రోగారు ముగింపు ఉపన్యాసము నందు, దేశములో బలమత్యము చాల అవసరమనియు, జస్టిసుపార్టి సభ్యులు తమ రాష్ట్రసమస్యల విషయాన్ని మాత్రమే దృష్టిలోనుంచక, యావద్భారత సమస్య గూర్చి ఆలోచించాలనియు తెలిపిరి. "కాంగ్రెసేతర పార్టీలు ఆసేర ప్రకటనలు గానించి తీర్మానాలు చేసినవి కాబట్టి దేశములో కట్లా మంచి కట్టుదిట్టము గల పార్టీ కాంగ్రెసు పార్టీ లేదు. ఇతర పార్టీలన్నియు కాంగ్రెసుతో కలసి జాతీయోద్యమము పాల్గొనవలెను.

కాంగ్రెసు ఆశయమే మన ఆశయము

"కాంగ్రెసు భావమే జాతీయభావము. అది అందరికి వర్తించునదైనందు స్వరాజ్యం స్వాతంత్ర్యభావం అని. జస్టిసుపార్టి సిద్ధాంతము చెడ్డదని అ భావము లేదు. ఆ ఆశయాన్నే కలిగియుండి జస్టిసు సభ్యులను ప్రారంభించిరి. ఆధారం జస్టిసుపార్టీలో తిరిగి ప్రవేశించెదరా. బ్రాహ్మణేతరులను ఆకర్షించుటకు అందవచ్చును. కాని వారు సమప్రత్యేక హక్కులను కోరినారనుటతో ఆయన్ను జాతీయత్వభావం మరచి బలమత్యం తీసుకొనిరి.

ఆనాడు కాంగ్రెసు భావం అంతరించుటకు కాంగ్రెసు అనుసరించిన పద్ధతులు విధానం జస్టిసువారికి వర్తించకపోవచ్చును. కాంగ్రెసువిధానంకన్న కాంగ్రెసు ఆదర్శాలు ముఖ్యమైనవి. జస్టిసుపార్టీ ఆదర్శాలు గూడ అవే. స్వరాజ్యం స్వతంత్రతలను వాంఛించుట. ఈ ఆదర్శాలు భారతీయులందరికి సిద్ధించుటకు మహామహులకు మార్గదర్శకులకు క్రైస్తవులకు పార్సీలకు బ్రాహ్మణేతరులకు అందరికి సమానమే. వారికి అందరు కృషిచేయవలెను." అని సర్. పాత్రోగారు చెప్పిరి.

బి. సాలసుబ్రహ్మణ్యంగారు వందనము అర్పించుటతో సభ ముగిసెను.

రూజువెల్టుకు పోపు అనమ్మతి తెలుపలేదు

వాటికన్ రేడియో ప్రకటన

లండను, జూలై 24:—

రోమును అమెరికను విమానాలు బాంబు చేసిన విషయమై పోపు రూజువెల్టుకు అనమ్మతి తెలిపెనను వార్త సత్య. అబద్ధమని వాటికన్ రేడియో శనివారంరాత్రి చెప్పెను. పోపుగారు అధికారణ తెలిపినట్లు అక్షిసు వార్తాసంఘం పంపినవార్త నిరాధారమనియు ఇటాలియను వార్తాసంఘమును కొన్ని విదేశీయ వార్తాసంఘాలు రోము వికారి జనరలను కార్డినల్ మార్చెట్టిగారికి పోపు వ్రాసిన లేఖను వారా తప్పులతో ప్రకటించెనియను వాటికన్ రేడియో అనెను. రోమును బాంబువేయుట గూర్చి రూజువెల్టుగారికి పోపు స్వయముగా బహిరంగ అధికారణ తెలిపెనియను, దాడిజరిగిన రోజు సాయంత్రమే అమెరికను రాయబార ఉద్యోగి హారల్డు టిట్మాన్‌గారు పోపుయొక్క సెక్రెటరి యటకు ఆ హ్యోనిం గ బెనెనియు జర్మను వార్తాసంఘం ప్రకటించిన వార్తలకెట్టి ఆధారము లేదని యీ ప్రకటన తెలిపెను.

క్రైస్తవ పీఠంయొక్క ఆస్తిపాంబులకు సరియైనట్లు వసంతులెక్కువగా వ్యాపించిన కారణమున యీప్రకటన చేయవలసివచ్చెను. పోపు ఆస్తిలో సాన్‌లోరెంజో అను క్రైస్తవాలయపరిసరాలు చాలా పాడయ్యెనని వార్తలే పోపు తెలిపెనుగాని పూర్తి ధ్వంసము యయ్యెనని తెలపలేదు. చర్చి ముఖభాగము క్రైవశేషము విశేషము మాత్రమైనవని. కొని ఆలయం మొత్తము 13 వ శతాబ్దపుదొక్కటి. సమాధి చెక్కుచెదరకున్నది. ఈ క్రైస్తవాలయం నిలిగిన కొన్ని స్తంభాలు తప్ప పూర్తిగా శిథిలమైందని అక్కడి సెలిసినవార్త సరికాదు.

బాంబులు క్రైస్తవాలయంమీద బ్యూహపూర్వకంగా వేయబడలేదని మన పూర్వకముగా నమ్ముటకు పోపు సిద్ధంగాలేకయున్నట్లు ప్రకటనలు చేయుచున్నదని పోపు చేసిన ప్రకటన ఉదయపత్రికల కని ఉద్దేశింపబడెను గాని ఒకపత్రికవారికని మాత్రమేకాదు. రోమునగరము బహిరంగపట్టణముగా ప్రకటించుట సాధ్యమైనవిషయమే అయినప్పటికి అట్టిప్రకటన యిప్పటివరకు గావింపబడకుండుట విచారకరమని పోపు ప్రకటనలో తెలుపబడెను. తటస్థదేశములకు చెల్ల హక్కులను పురస్కరించుకొనియే పోపు క్రైస్తవాలయానికి కలిగిన నష్టములు తెలిపెను. మతస్వాతంత్ర్యహక్కులకు భంగం కలుగుచున్నందుకే పోపుగారు అసమ్మతి తెలుపవలసివచ్చిన దని తెలుపబడెను.

ముసోలినీ పదభ్రష్టత

మార్షల్ బడాగ్లియో ప్రధానిగ నియమించబడెను

ఇటలీ రాజుగారి ప్రకటన

ఇటలీ నిష్క్రాంత, ఇటలీ ప్రధానియైన సినర్ ముసోలినీ రాజీనామాకు ఇటలీ రాజైన విక్టరీగారు ఆమోదించారు. మార్షల్ బడాగ్లియో ముసోలినీ స్థానంలో ఇటలీ ప్రధానిగ నియమించబడెను. ఇటలీరాజునూ, నూతనప్రధానియున్నూ ప్రత్యేక ప్రకటనలను చేశారు.

లండన్, జూలై 25:—

ఇటలీరాజు విక్టర్ ఎమాన్యుయల్ జారీ చేసిన ఈక్రింది ప్రార్థన చేదువును నేటిరాత్రి రోమ్‌రేడియో ఉద్ఘోషించెను:—

ఇటలీ సేనాధిపతీ! నేను సర్వసేనాధిపత్యమును స్వీకరించుచున్నాను. ప్రతివారును నియమిత స్థానమునందుండి తమబాధ్యతను నిర్వర్తింపవలెను. మెసిటోనులనీ తన ప్రభుత్వాధిపత్యమునకు, ప్రధానిపదవికి, విదేశాంగ మంత్రిపదవికి దయ సంగిన రాజీనామాను పూర్వభావముతోనే కరించి, ఆతనిస్థానే ఇటలీ సేనాధిపతియగు మార్షల్ బడోగ్లియోను నియమించియున్నాను. ప్రజల సర్వస్వర్పింపవలసినదిగా, భాగ్యలేమ నిర్వర్తింపనిచో నష్టకలిమి సంభవింపను. అధికారధర్మాన్నారమున కొంతమాత్రము అంగీకరింపను. పవిత్రమగు మనమాతృభూమి శరీరమునందు చేర్పడిన గాయములనిమయమై అందరికిని తెలిసియున్నది. తన సేనల నిర్వర్తపరాక్రమముచేతను, ప్రజలందరి అచంచలదీక్షవల్లను ఇటలీ దేశము మరల కోలుకొనగలదు.

మార్షల్ బడాగ్లియో ప్రార్థన చేదువు

నేటిరాత్రి క్రొత్త ఇటలీప్రధాని మార్షల్ బడాగ్లియో గావించిన ఈ క్రింది ప్రార్థన చేదువును రోమురేడియో ప్రకటించెను:—

సార్వభౌముని ఉత్తరవును శిరసావహించి దేశముయొక్క సైనిక పరిపాలనమును నేను సర్వాధికారములతో స్వీకరించితిని. యుద్ధమింకను జరుగుచుచేయున్నది. శత్రువు దండయాత్ర జరిగిన రాష్ట్రములలోను, వారి పైన పట్టణములలోను దుర్భర నష్టకష్టములకు లోనైన ఇటలీ ప్రజలు పూర్వ సంప్రదాయ రక్షణ పరాయణులగుటచేత శాంతి సంగిన వాగ్దానములయందు నిశ్వాసము కలిగియున్నారు. నవ మాతృభూమి స్వయంపమైనట్టియు, మనందరికి అదర్శప్రాయమైనట్టి నక్షత్రవర్తికి అందరము కలిసి శోభిద్దవలెను. నేను నిర్వర్తింపవలసిన విధిని చక్రవర్తి స్పష్టముగాను, క్లుప్తముగాను తెలిపెను. ఈ విధిని నేను నిష్కర్షగా పరిపాలింతును. అధికారులు వారు, ప్రజాశాంతికి భంగముచేయ ప్రయత్నించువారు నిర్దాక్షిణ్యముగా అణచివేయబడుదురు. ఇటలీ చిరకాలము జీవించు గాక! రాజు చిరకాలము జీవించు గాక!

ఇటలీ జాతీయగీతము పాడిరి

లండను, జూలై 25:—

అర్ధరాత్రి సమయమున ఇంగ్లీషు బులిటిన్లలో సినర్ ముసోలినీ రాజీనామా సంగతి ప్రకటించిన తరువాత రోము రేడియో మామూలు మాదిరిగా ఫాసిస్టు గీతములకు, ఇటాలియను జాతీయగీతంబాడెను. ప్రసారము తారీఖు తెలిపి నప్పుడు, ఫాసిస్టు శకపంచవత్సరమును వదలివేసెను.

హిట్లరుకు, జర్మనీకి గొప్పదెబ్బ

లండను, జూలయి 25:—

రాయిటరు డిప్లొమాటిక్ విశేషము యిట్లు వ్రాయుచున్నారు:—

ఈ యుద్ధంలో అక్షరాజ్యములవారికి తగిలిన ప్రేటంలన్నిటిలోను మసులోనీ రాజీనామా గొప్పది. అక్షరాజ్యములవారి రెండు స్తంభములలో నొకటి కూలిపోయినది. భవిష్యత్ పరిణామమునుగూర్చి క్రాంత ఆశతో నేటిరాత్రి లండనుప్రముఖులు వీ వార్త నందు కొనిరి. ఇంతవరకు తెలిసిన సంగతులనుబట్టి నీతిగతులను స్పష్టంగా తెలిసికొనుటగాని, ముందేమి జరుగునో ఊహించుటగాని వీలుపడదు. ఇటలీరాజు సినర్ స్కోర్జాను పిలిపించుకొని మార్షల్ బడాగ్లియోను పిలిపించెను. ఇటలీ యింకను విశ్రమించలేదు. యుద్ధమును చేయుచున్నది. జాతీయపతాక చుట్టు చేరవలెనని ఇటలీప్రజలు కోరబడియున్నారు. ఇటలీ యింకను యుద్ధముచేయుచున్న దేశమనుటచే ఆ దేశము లొంగిపోవుటకను మిత్రమండలి విజృంభణము సాగుచునేయుండును.

హిట్లరు సహాయము నిరాకరించెనా

రోమ్నాట్లక్రిందు హిట్లరు మసులోనీ నిలకు బగిగిన సమా వేశమునకు మసులోనీ రాజీనామాను సంబంధించినది చెప్పలేదు. తనకు సహాయము చేయవలెనని మసులోనీ కోరిన కనపడకోర్కెను హిట్లరు నిరాకరించి యుండునని తలించవచ్చును. ఇటలీ మసులోనీ అధికారమను, పలుకుబడి తగ్గిపోయెను. సినర్ స్కోర్జా ఫాసిస్టుపార్టి నాయకత్వమును స్వీకరించినట్లు కనబడెను. వినను ఈ వార్త చాలా విస్మయము కలిగించెను. మసులోనీ రాజీనామా ఇటలీ దుర్భర స్థితి ఫలితము, చిహ్నమునై యున్నది. హిట్లరుకును, జర్మనీకిని యిది చాలా గొప్ప దెబ్బ.

ముసులోనీ నిర్బంధితుడయ్యెను

న్యూయార్కు, జూలై 26:—

న్యూయార్కుటైమ్సు పత్రికకు స్విజర్లాండులోని బర్న్ నగరవిశేషము యిట్లు వ్రాసెను:— ముసులోనీయన్ను ఫాసిస్టుపార్టి కార్యనిర్వాహకులు స్కోర్జా యన్నూ ముసులోనీయొక్క యిద్దరుమంత్రులున్ను వారియిండ్లలోనే నిర్బంధితులుగా ఉంచబడిరి ఇటలీనుంచి స్విజర్లాండుకు టెలిఫోనువార్తలు ఆగిపోయినాయి. కాని యీ టెలిఫోనువార్తలు ఆగిపోవుటకు పూర్వము యీ క్రింది వార్త వచ్చెను. వారందరను రోమునగరంనుండి మరొక ఊరికి తీసికొనిపోయిరి. ఆ ఊరికిపోయే మార్గములన్నియు కవాలుమల పహారాలో ఉంచబడినవి.

ముసులోనీ ఆనారోగ్యం కారణము

బర్లిన్, జూలయి 25:—

"ముసులోనీ కొంతకాలమునుండి జబ్బుగానున్నాడు. ఈ కారణమున ఇటలీ ప్రభుత్వములో మార్పు కలిగినది" అని ఇటాలియను న్యూస్ ఏజన్సీ ప్రకటించిన వార్తను జర్మను న్యూస్ ఏజన్సీ ఉద్ఘోషించెను.

ముసులోనీ నూనపరిస్థితి చాలా అస్థిరమై కలిగించు నున్నట్లు రెండు రోజుల క్రితమే తనకు నమ్మకముగా తెలిసెనని వాడింగటను వండలి మిత్రశాఖవారు గ్రహించిన ఒకరు చెప్పిరి. హిట్లరును కలిసికొనుట పూర్వమే ముసులోనికి యార్కులు వచ్చి అరగంటపైగా పడిపోవుచుండెను. నిద్రపట్టక ఆపుకొనజాలక పోయెను. జర్మనీనాను ఇటాలియనులపై అధికారము నెరపవలసి చేయు యుద్ధములో ప్రవేశించుటకు కారణమని అతను మాటిమాటికి చెప్పుచుండెను.

కృపలో కామన్వెల్త్‌లో ప్రకటన

లండను, జూలై 25:—

న్యూస్ క్రానికల్ పత్రికా రాజకీయవిశేషము యిట్లు వ్రాయుచున్నాడు:—

త్వరలో, ఇటలీ పరిపాలనల విషయమున్ను కామన్వెల్త్ ప్రధానిచర్చలు ప్రకటనగావిస్తున్నాడు. ఆదివారం రాత్రి శ్రద్ధపోయిన తరువాత మంత్రులు యిష్టాగోష్ఠిగా సమావేశములు జరిపిరి. ఇటలీలో చేపట్టిన చర్యలు ఆశ్చర్యకరమైనవి.

(రేపటి చూడుడు)

సర్వత్రా జర్మనులు వెనుకంజ వేస్తున్నారు

రష్యన్లు శత్రుతిరుగుదాడులను సాగనివ్వటంలేదు

ఆర్కిటిక్ ప్రాంతంలో తీవ్రపోరాటం

మాస్కో, జూలై 26:—

ఆదివారంరాత్రి సోవియట్ ప్రకటన:— రష్యనుసేనలు శత్రుప్రతిఘటనను తిరుగుదాడిని ఎదుర్కొంటూ 26 వ తేదీన 24 మైళ్లు ముందుకు 5½ మైళ్లవరకూ విజృంభించారు. 30 పల్లెలను ఆక్రమించారు. బియల్‌గరాడ్‌రంగంలో విమాన పర్యవేక్షణ, కొద్ది పోరాటం జరిగినవి. డోంబాస్ ప్రాంతంలో ఇజియం దక్షిణంగానూ, యారోస్లావ్ గ్రాడ్‌కు వైరృతిగాను విమానాలు నష్టి తిరిగెను. 24 వ తేదీన అన్నిరంగాలలోనూ కలసి 64 శత్రువిమానాలను నాశనం చేసినవి. 56 శత్రువిమానాలను కూల్చివేసినవి.

జర్మనుశ్రేణుల భగ్నం

ఓరెల్‌కు ఉత్తరాన రష్యనుసేనలు భగ్నపరచెను. మస్కోరంగంలో పోరు తీవ్రతరిగెను. అని బ్యూరిపోకేడియో నిన్నరాత్రి చెప్పింది.

రాయిటర్సు ప్రత్యేకవిశేషము

మాస్కో, రోస్టాల్ ల పతనానంతరం ఓరెల్ ఉత్తరరంగంలో రష్యనులు యాపిన బలం మరీ చెప్పలేనంతగా యుయ్యలేదు. ఓరెల్ ఉత్తర ప్రాంతంలో జర్మనీ తనకు గల విమానబలాన్నంతా కుప్పించింది. అందువల్ల దక్షిణభాగంలో బలం తగ్గింది. పర్వత్రా జర్మనులు వెనుకంజవేస్తున్నారని తాజా వార్త. చాలా జర్మనులు లొంగిపోయినారు. గత సాయంత్రం ఇల్లా సంధించలేదు. సోవియట్ విమానాశ్రయాల వెనుక వచ్చి జర్మను విమానచోదకులు దిగుచున్నారు. జర్మనుసేనల వ్యవహారం కలగాపులగంగా ఉంది. కొందరు డస్కొ మస్కోలకు బాగా నలుబడినవారు. కొందరు ఏమీ శరణ లేనివారైయున్నారు.

ఆర్కిటిక్ ప్రాంతాన పోరాటం

ఆర్కిటిక్ ప్రాంతాన ఫిన్నిషు సేనలను చొచ్చుకొని రష్యనులు జర్మనులను వెనుకకు తరుమగా జర్మను వార్తాసంఘం చెబుతోంది. రష్యనులు తీవ్రమైన పోరాటంతో పెట్సామో ప్రదేశకాల్వ ప్రాంతాన 3 చోట్ల విజృంభించారు, కొన్ని చోట్ల ముందుకు వచ్చారు. గాని ఫిన్నులకు నష్టపరచబడినవని ఫిన్నిష్ ప్రకటన తెలుపుతోంది.

జర్మను తిరుగుదాడి

ఓరెల్ దిశగా రష్యన్ సేనలు విజృంభిస్తున్నాయి. ఓరెల్‌కు ఉత్తరాన శత్రువు పారిపోవుచున్నట్లు కన్పించుచున్నది. ఓరెల్ రంగంలో శత్రువు తీవ్రంగా తిరుగుదాడి సాగించాడు. అదే సమయం ముందుకు రావ ప్రయత్నించి, చాలా ఆశ్చర్యమను, ఫైరులను కోల్పోయి వాస్తు వెనక్కు పోవలసి వచ్చింది. ఓరెల్‌కు దూరాన రష్యనుసేనలు తమ దాడిని సాగిస్తూ బాల్కాగ్రామాలను పట్టుకొన్నారు. 1000 శత్రుసేన దుమ్ముయి పోయింది. చాలమందిని దీలుగ పట్టుకొన్నారు. ఓరెల్‌కు దక్షిణాన్న దక్షిణ కాలిపోయిన పట్టణ శిథిలాలు ఉత్తరాన శత్రు ఆక్రమిత ప్రాంతాలను మన సేనలు తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

ఫ్రెంచి కోస్తాపై నౌకాయుద్ధం

ఒక శత్రునావ మునిగెను

లండను, జూలై 25:—

తూర్పు తీరమందున్న కోస్తా రక్షణ చిన్న నౌకలు వారికి ఫ్రెంచికోస్తాపై శత్రువులతో యుద్ధంచేసి ఒక శత్రువిమానను నుంచెను. తమకు కనులు చీకటిదాటుట కన్పించుచుండి పారిపోయెను. మునిగిన శత్రునావను తుంపన వారును లక్షించబడిరి. మన నావ లన్నీ క్షేమ భద్రముగా చేరుకొనెను. దాటికి నష్టమేమీ కలుగలేదు అని అడ్మిరాల్టి ప్రకటన తెలిపెను.

జర్మను జనరలు హత్య

లండను, జూలై 25:—

స్విట్జర్లాండ్‌లో ఒక జర్మను జనరలు మోటారు సక్కబోయి మరణించగా ఫ్రెంచివేర్పులు ఆతనిని చంపివేసిన అల్లియన్సు శోధకులు అంటూ తెలిపెను. జర్మనులపై యిట్టి కృత్యాలు యిటీవల ఫ్రెంచ్‌లలో అధికముగా జరుగుచున్నవని రేడియో ప్రసారకుడు తెల్పెను.

జర్మనీకి ఫ్రెంచి కార్మికులు

లండను, జూలై 25:—

జర్మనీలో పనిచేయుటానికి మరి కొందరు ఫ్రెంచికార్మికులు ఫ్రాన్సునుండి వెళ్లుచున్నారని జర్మనుల ఆదేశమునుండే ప్యారిస్ రేడియో యీ వార్త తెలిపెను. నీటి తరువాత జర్మనీకి యిప్పటికి ఫ్రెంచి కార్మికులను కోరలేదు ఎందుచేతనున్నట్లు ప్యారిస్ రేడియో చెప్పెను.

గాంధివల్ల ప్రభుత్వవైఖరి

భారతశాసనసభలో ప్రశ్నలు

శత్రుదాడులలో మరణించినవారికి నష్టపరిహారము

న్యూఢిల్లీ, జూలై 26:—

నేటివరకు భారత శాసనసభ ఢిల్లీలో సమావేశమయ్యెను.

ప్రశ్నోత్తరములు సమాధానమిస్తూ గాంధిగారు వ్రాసిన లేఖలుయొక్క ప్రతిని సభవారికి తెలుపవలయునని జస్టిస్ గారు ఒక ప్రశ్న నడిగిరి. ఈ లేఖను బహిరంగపరుచుటకు అనుమతి ఇవ్వబడలేదని కోరును పిలిచిన్నగారు పంపినలేఖ దానికి ప్రభుత్వం ప్రత్యుత్తరం ప్రకటించనలెనని ఖురేషీగారు కోరగ

ఈ లేఖ మరెవ్వరికైనా చూపబడెనా అని ప్రశ్నింపప్రత్యేకముగ ఎన్నడును చూపబడలేదని ప్రభుత్వోత్తర మిచ్చబడెను.

గాంధిగారికి కారాగృహంలో చూచుటకు అనుమతి ఇవ్వబడలేదని కోరును పిలిచ్చిన్నగారు పంపినలేఖ దానికి ప్రభుత్వం ప్రత్యుత్తరం ప్రకటించనలెనని ఖురేషీగారు కోరగ ఈ లేఖలు బహిరంగపరచడ వీలు లేదని హోంమెంబరుగారు జవాబిచ్చిరి.

వల్లభాయి గారు:—ఈ విధంగా గాంధిగారి కోర్కె అప్పుడప్పుడు మీరు తిరస్కరించడానికి కారణమేమి? [illegible] ఆంగ్లేయులకూ మధ్య విభేదమును పట్టువల్ల యొందుకు?

హోంమెంబరు:—గాంధిగారితో యితరులు సంభాషణలు జరుపుటకు అనుమతి కూర్చుటకు ప్రభుత్వప్రయత్నము చేయవలెనని కోరుచున్నారు.

శత్రు దాడులు

శత్రుదాడులు గూర్చి ఎ. ఎస్. [illegible] న్యాయశాస్త్రగారిని ప్రశ్నించగా [illegible] ఈ క్రింది ప్రత్యుత్తరం మిచ్చిరి:—

సెప్టెంబరు 2 జూలై 24 వ తేదీలమధ్య [illegible] జర్మనీయ భారతీయులను పైకి ప్రాముఖ్యతగల స్థలములపై 7 పర్యాయములు శత్రువు బాంబులు వేసెను. ఈ దాడులలో సామాన్యప్రజలలో 110 మందికి గాయములు తగిలినవి. రెండింట 28 మందిమరణించిరి. ఆ స్థితికలిగిన నష్టం అత్యల్పం.

పసిఫిక్కు యుద్ధరంగం

మిత్రవిమానదాడి విజృంభించినది

లండను, జూలై 25:—

పైసిఫిక్ పసిఫిక్కు యుద్ధరంగంలో మిత్రవిమానదాడులు తగ్గి విజృంభించినవి.

పైపు బాంబర్లు కొన్ని వారు ఉదయం [illegible] బాంబులు వేసెను. నాలుగుకాలం మందాకు ఎనాయాన్యగా నున్న బ్రిటిష్ కొండవద్దనున్న జపాను ఫిరంగులమీద బ్రిటిషు బాంబులు వేసెను.

న్యూగినియాలో తీరమంటి కొన్ని జపాను జాతుల పోవుచుండెను. బాంబుదాడి మిత్రవిమానాలు బాంబులు వేసెను. ఒక కిరణాయుధాలు నాశనమైనవి. మరొక రెండు తిరుగబడెను.

న్యూగినియాలో బాంబులు ప్రదేశం మీద మిత్రవిమానాలు 60 టన్నుల బాంబులు వేసెను. అందులో పేలుడు పదార్థాలు వేసినవి.

మిత్రవిమానాలు తీరమును నున్న జపాను పైన శత్రువులు మీద కూడా బాంబులు వేయబడెను.

టిమోరు దీవిలోని 4 ప్రదేశాలు మీద బాంబులు వేయబడెను.

కృతజ్ఞత

"వి. యెంకెరుమానాక్ చెట్టి దంపతులు, వారి వివాహ నందుచ్ఛభ్రమణందు, మిత్రులును, శ్రేయోభిలాషులును పంపిన అభినందన సందేశములకు, కానుకలకు, తమ కృతజ్ఞతను మూపుచు, ఒక్కొక్కరికి ప్రత్యేకముగా జవాబు వ్రాయలేనందుకు క్షమింప వేడుచున్నారు."

EDUCATIONAL

కర్నూలుజిల్లా, ఆళ్లగడ్డ, రైతులు

ముదిల్ స్కూలుకు ఒక డ్రాయింగు మాష్టరు, ఒక ఫిజికల్ డ్రిల్లుకు యిన్‌స్ట్రక్టరు కావలెను. స్కూలు రకిస్థాం డెంటులకు వసతి సంతుకొనవచ్చును.

డాక్టరులకు

ఒంగోలు మునిసిపల్ హైస్కూలులో 8 మాసములపరకు ఒక నైయం. సి.ఎస్. ఫిజికల్ యిన్‌స్ట్రక్టరు కావలెను. వేతనము, రు 25-2/2-45 లు స్కేలుమీద రు 25/- లు యీ నెలాఖరులోపుగా దరఖాస్తు పెట్టుకొనవలెను.

(సం) టి. గోపాలకృష్ణారావు, మునిసిపల్ కమీషనరు, ఒంగోలు.

వేలం నోటీసు

విజయనగరం యెస్టేటు యిలాకా

విజయనగరం, ఎ, బి, తాలూకాలలోని యీ దిగువ నోటుకాబడిన గ్రామాధుల తా॥ బంజర్లు సాగుహక్కు నజరాణాకి 30-7-43 తేదిని విజయనగరంకోటలో బహిరంగముగ కేలం చేయబడును.

1. సేరర్లవలస సర్వే 97/A1; 119/1B, 1-I యు 21-58.

2. కోర్లాంగ్రామం సర్వే 40/2A/2B; 111, 224/B, 274 యు 28-16.

3. గుషిణిగ్రామం సర్వే 135/B, D, 165/2A యు 45-32.

4. పతివాడ సర్వే 2/B, 5/A,C, 207/B, 211 యు 48-13.

కావలయు భోగట్టాకు రాజా అమీనా గారికిగాని, ఎస్టేటు కలెక్టరువారికి గాని వ్రాయవలెను.

(సం.) కె. ఎస్. అనంత రామన్, బి. సి. యస్. ఎస్టేటు కలెక్టరు.

నోటీసులు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 861/42.

O. S. No. 351/1938.

వాది (డిక్రీహోల్డరు):-ఉప్పలపాటి మునిస్వామినాయుడు.

చిత్తూరు తాలూకా పెనుమూరు యిలాకా సామిరెడ్డిపల్లె మజరా శింగరయ్యగారి పల్లిలో యుండు పి. చంగయ్యరెడ్డి కుమార్లు, మునిసామిరెడ్డి (2-వ ప్రతివాది) పండురెడ్డి (4-వ ప్రతివాది) పిర్లకు (ప్రతివాదులు 2&4) పై నెంబరులో దావా అమలుజరపి సొత్తులను కోర్టు ద్వారా వాని విక్రయమునకు తెచ్చి, సదరు విక్రయ ప్రకటన మరల్తులను నిర్ణయించుటకుగాను 10-8-43 తేదీ ఉదయం 11 ఘంటలకు వాయిదా వేయబడియున్నది.

టి. ఎన్. విజయరాఘవాచార్యులు, వాదివకీలు, చిత్తూరు, 23 7-43.

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మదనపల్లిలోని కె. జ్ఞానప్రకాశం గారి జీవితంపై వారికిదేసిన పాలసీ నెంబరు 385720 పోయినదని తెలిసినందున యీ తేదీ లగాయతు ఒకమాసంలోపుగా యెవరు యెట్టి ఆక్షేపణలు దాఖలుచేయనివో మూర్తిగేటు పాలిసీ జారీ చేయబడును.

బొంబాయి 26-7-43 } హెచ్. ఎడ్విన్ జోన్సు, మేనేజరు.

అంట్లు, విత్తనములు

గ్యారంటీయైన ఇంగ్లీషు మరియు [illegible] 30 వ్యాట్లు రు. 4-4-0 [illegible] బొంబాయిలో సీడ్ కంపెనీ, [illegible], బొంబాయి.

మరణించినవారితో మాట్లాడుట

మృతులాంతిన వీరు బంధుమిత్రులతో మాట్లాడుట మన్నను, వారి సహాయంతో మీకోరికలను నెరవేర్చుకొనండి. వివరాలు ఈదిగువ చిరునామాలు ఇంగ్లీషులో ALL INDIA SPIRITS BUREAU, P.B. 233, LAHORE. 1(2-111)

గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆషాఢ బ॥ ఏకాదశి 1943 సం॥ జూలై 27 మంగళవారం

మం॥ ఏ రా 3-20 తో హి తె 4-50 వర్జ్యం రా 8-25 ల 10-6 కు.

బ॥ ద్వాదశి జూలై 28 బుధవారం

బ॥ ద్వా తె 4-13 మృగ తె 6-24 వర్జ్యం ఉ 10-48 ల 12-29 కు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఆషాఢ బ॥ దశమి

సోమవారము

ముసులోనీ పదచ్యుతి

ముసులోనీ, ఇటలీప్రభుత్వప్రధాని పదవికి రాజీనామా నొసగె ననువార్త మిత్రదేశము లన్నిటియందును, ఆనందసంభ్రమముల గల్గించును. నేటి మహాసంగ్రామమునకు హిట్లరు ఎంత కారణమో ముసులోనీ గూడ అంత కారణము. వీరుభయులును కలసియే ఐరోపా - ఆఫ్రికా ఖండములను జర్మను - ఇటాలియను సామ్రాజ్యములుగ పంచుకొనుటకు కుట్ర సల్పిరి. వీరుభయులలోను ముసులోనీయందియే తానా రాజకీయపద్ధతులనేర్చుకొంటి నని హిట్లరు స్వీయచారిత్రమున వెల్లడించెను. సుందోపసుందులవలె వీరుభయులును గలసి, దుర్బలరాష్ట్రములపై దౌర్జన్యముగ బడి ఆక్రమించుకొనుటకు ప్రారంభించిరి. హిట్లరు—ముసులోనీ లీ విధముగ నేకముగాని ఎడల, నాల్గువత్సరములుగ ప్రపంచమీ దారుణ సంగ్రామమున కుగురియయ్యెడిదిగాదు. అట్టి వీరుభయులలో ముసులోనీయే ప్రప్రథమమున, నేడు పదచ్యుతుడై పతన మందవలసివచ్చెను.

ముసులోనికి ఇట్టిస్థితి పట్టునని మిత్రనాయకులనుకొనుచున్నదే. ఇటాలియను ప్రజలకు "శాంతి" గావలసియున్నచో, తమ నాయకులను మార్చుకొనవలసిన దని ఇటీవలనే మిత్రరాజ్యములు హెచ్చరించెను. ఇటాలియన ప్రజలకు అసలే సంగ్రామమునందుత్సాహము లేదు. అబిసీనియా, తూర్పు ఆఫ్రికా పోరాటములయందలి పరాజయముతోడనే వారికున్న ఆ మాత్రపు ఉత్సాహము గూడ చల్లారినది. అటుపిమ్మట లిబియా పరాజయములు ఇటాలియనులలో దగులు గల్గించినవి. ప్రాచీన రోమక సామ్రాజ్యమును పునరుద్ధరింపవలెనను ప్రగల్భములతో బయలుదేరిన ముసులోనీ, రెండువత్సరముల పోరాటములో, ఇదివరకున్న సముద్రాంతర సామ్రాజ్యమునుగూడ పూర్తిగ కోల్పోయెను. నేడు సిసిలీ పోరాటముతో, ఇటాలియను భూభాగమునకే సంగ్రామ జ్వాలల ప్రమాదము వ్యాపించుచున్నది. వీనిచే, ఇటాలియను ప్రజలకును సైన్యమునకును గూడ, నిస్పృహ వ్యాపించెను. సిసిలీయందు ఇటాలియను సేనలు, పోరాడకయే వేలకొలదిగ లొంగిపోవుటయే, ఇందుకు నిదర్శనము. మిత్రబలములు రేపు ఇటలీ నడిగడ్డయందు దిగినను ఇటలీ సేనల వైఖరి ఇంతకంటె భిన్నముగ నుండు నని తలంచుటకు వీలులేదు. మీరుదుమిక్కిలి, ఇటాలియను పట్టణములును, లక్షలకొలది ప్రజలును ఇంతకంటె భీకరమగు అగ్నిజ్వాలకు గురియై భస్మీపటలము గావలసి వచ్చును. అట్టి భీభత్సము నుండి ఇటలీని కాపాడవలె ననినయెడల, ముసులోనీ అధికారపరిత్యాగ మొనర్చి, ప్రభుత్వమును మరియొకరికి అప్పగించుటకంటె గత్యంతరము లేకపోయినది.

ముసులోనీ రాజీనామాకును మూర్ఖులు బడాగ్లియో ప్రధాని పదవిని స్వీకరించుటకును అర్థమేమి? కేవలన ఇటలీలో సంగ్రామోత్సాహ మధికమగునా లేక మిత్రరాజ్యముల కిది సంధి ఆహ్వానమా అను ప్రశ్నలు ప్రతివారికిని గలుగుట సహజము. లోనీకంటె బడాగ్లియో పై సైనికదళముల కెక్కువ అభిమానము గలదను విషయము నిజమే. కాని ఈ మార్పు కేవలము సైనికసహకారమును సంపాదించుట కుద్దేశింపబడినదిగాదు. ఇది ఇటలీయును, ఇటాలియను ప్రజలును యుద్ధముచే విసిగిపోయి రనుటకు చిహ్నము. గౌరవప్రదమగు సంధిని వాంఛించుచుండి రనుటకు గుర్తు. బడాగ్లియో సేనాని అధికారమును స్వీకరించుచు "సంగ్రామ మికను సాగుచునే యుండు" ననియు, ఇటలీ ఇతరులకు గావించిన వాగ్దానములను త్రికరణశుద్ధిగనిలుపుకొనుననియు ప్రకటించి యుండెనను విషయముగూడ నిజమే. కాని అదే సమయమున, మిత్రమండలిదెబ్బలచే శిథిలమై పోయిన ఇటాలియను నగరముల గురించియు, తీవ్రాఘాతముల గురించియు హెచ్చరించెను. ఇంతకంటెను, భీకరమగు నష్టములనుండి ఇటలీని రక్షించవలెననిన యెడల, ఇటలీ సంగ్రామమునుండి వైదొలగి, మిత్రమండలితో సంధిచేసుకొనుటకంటె గత్యంతరము లేదు. కాని, తాను ఒంటరిగ ప్రత్యర్థులతో సంధి చేసుకొనన ని ఇటలీ జర్మనీతో ఒప్పందము గావించుకొనియున్నది. సిసిలీయందును, ఇటలీయందును గూడ, ప్రధానమగు ప్రదేశము లన్నిటియందును జర్మను సేనలు నిలచి కాపాడుచున్నవి. ఆ విధముగ ఇటలీ ఇంచుమించు జర్మనుసైనిక ఆక్రమణయందున్నది. గనుక, జర్మనీ అంగీకారములేకుండ, ఇటలీ వేరుగ సంధిప్రయత్నములు వలపెట్టుట కష్టసాధ్యము. కాని ఇటలీనిగాని ఇటాలియను సేనలగాని, జర్మనీపై సంగ్రామమునకు మిత్రరాజ్యములు వినియోగించుకొనని విధముగ, ఇటలీకి సంధిలభించుచో, జర్మనీ కూడ ఆక్షేపించు నని తలంచుటకు వీలులేదు.

ముసులోనీ రాజీనామా, జర్మనులు గూడ విజయవిశ్వాసమును చలింపజేయును. ముసులోనీ హిట్లరుతో సంప్రదించి వారము రోజులు కాలేదు. ముసులోనీ ఆసమయమున ఇటలీయొక్క క్లిష్టస్థితిని జర్మను సహాయము లేనిది, ఇటలీ నిలువజాలదను విషయమును గూడ వెల్లడించియే యుండవలెను. హిట్లరు తగు సహాయమును వాగ్దానమొనర్చియున్నచో, ముసులోనీ ఇపుడు రాజీనామా నొసగవలసి వచ్చియుండదు. తాము సహాయమొనర్చజాలనపుడు, ఇటలీ విడిపడి, జర్మనీకి ప్రతికూలము గాఖి సంధిని గావించుకొనుచో హిట్లరైనను ఆక్షేపింపజాలడు. ఆక్షేపించినను ప్రయోజనముండదు. ముసులోనీ పతనము ఇటలీ సంబంధించి నంతవరకు హిట్లరుకు గూడ పతనమే. అక్షరాజ్యముల రెంటిలో ఇటలీ కూలిపోయినపిమ్మట, జర్మనీ ఎక్కువకాలము నిలచుట దుస్సాధ్యము.

జి. యు. సి. ఎస్. అధ్యక్షులు

మద్రాసు, జూలై 24:—

క్రిస్టియన్ అర్బను కో ఆపరేటివు సొసయిటీ అధ్యక్షులుగ ఆర్. కృష్ణమూర్తి అయ్యరుగారు నిన్నను డైరక్టరుల సభయందు ఎన్నుకొనబడిరి.

చేమగ్గాలను మినహాయించాలి

కంట్రోలు ఆర్డరుగూర్చి విన్నపం

బెజవాడ, జులయి 25:—

అ. భా. చేనేత పనివాండ్ర సంఘాధ్యక్షులగు టి. శ్రీకంఠంగారు, ఇండియా ప్రభుత్వ కార్యదర్శికి ఒక విన్నపం పంపిరి:—

నూలువస్త్రాల కంట్రోలు ఆర్డరునుండి చేమగ్గాలవస్త్రాలను మినహాయించాలనికోరిరి. పూర్తిగ మినహాయించుటకు వీలులేనపుడు, నేత పనివాండ్ర సహకార సంఘాలను యెక్కువచేసి, అన్ని రాష్ట్రాలలోను నేతగాండ్రను యీసంఘాలలో చేర్పించి, మదరాసు ప్రభుత్వం చేసినట్లు వారిచేత చవుకవస్త్రాలు నేయింపించ గోరిరి.

మధుర వర్తకుల సభ

మధుర, జూలై 25:—

మధుర, రామ్నాడు, టిన్నవెల్లి జిల్లాల వస్త్రాల వర్తకులు సుమారు 500 మంది సమావేశమయి, నూలు వస్త్రాలకంట్రోలు ఆర్డరులోపభూయిష్టంగా నుందనియు, వానిని విధివర్తక & వాణిజ్యసంఘముల సూచనల ప్రకారం సవరించాలనియు కోరుచు తీర్మానించిరి. ఎస్. కె. సుందరం అయ్యరుగారి అధ్యక్షతను ఒక ఉపసంఘం నియమించి, యిందువిషయమున వర్తకులకు నష్టంరాకుండా చేయవలసిన కృషియంతా చేయగోరిరి

ధాన్యం కొరకు ఇండ్లుదూరుట

బళ్ళారి సంఘటనలగూర్చి ఆంధ్ర వాణిజ్యసంఘం విన్నపం

మదరాసు, జూలై 26:—

ఆంధ్ర వాణిజ్యసంఘ కార్యదర్శిగారు, బళ్లారి కలక్టరుకి లేఖ వ్రాయుచు, ఆ జిల్లాలో పోలీసు ఉద్యోగులు రిజెన్యూ ఉద్యోగులు ప్రైవేటు ఇండ్లలోదూరి ప్రజలు ధాన్యం దాచుకుంటున్నారనే నెపంమీద అధికారులు ధాన్యాలు తీసుకపోతున్నారని తమ సంఘానికి వార్త వచ్చిందనియు, యిట్టి జులుం సబబు కాదనియు ప్రజలలో అశాంతి కలుగునని యు హెచ్చరించిరి. ఎవరింట ఎంతవరకు బియ్యము, రాగులు మున్నగునవి వుండుట న్యాయమో, ఎంతకు మించితే దాచుటకుండ ఆనుకో అధికారులు పరిమితి నిర్ణయించిన బాగుండునని. ఉద్యోగులు మర్యాద తప్పకుండ ప్రవర్తించునట్లు చేయగోరిరి.

భారత స్వరాజ్యపార్టీ కౌన్సిలు సభ

బెజవాడ, జూలై 25:—

భారత స్వరాజ్యపార్టీ మళ్లీ సరిగా పనిచేయడానికి తగినయేర్పాటులను వెంటనే చేయవలె నని ఆంధ్రస్వరాజ్యపార్టీ అధ్యక్షుడు నుమ్మడివల వేంకటసుబ్బారావుగారు భారతస్వరాజ్యపార్టీ ప్రధాన కార్యదర్శియైన డాక్టరు బిదనచంద్రరాయ్ గారికి వ్రాశారు. ఈ పార్టి కౌన్సిలుసభ ముందుగా జరగవలెనని రాయిగారు వ్రాశారు త్వరలోనే యీ కౌన్సిలుసభను జరపడమును గురించి బూలాభాయిదేశాయి, కే. ఎం. మున్షీ గారు మొదలైనవారికి సుబ్బారావు గారు వ్రాశారు.

చిమూరుకు ఆనేగారి ప్రయాణము

వార్ధా, జూలై 26:—

సింహళంలో యిండియాదొరతనంవారి ప్రతినిధిగా నియమింపబడిన ఎం. ఎస్. ఆనీ గారు రేపు చిమూరుచేరుతారు. వీరు ఆగస్టు నెల 15 వ తేదీలోగా సింహళంచేరి అధికారమును స్వీకరిస్తారు.

ఆచార్య భిన్సాలీగా రిదివరకే చిమూరు వచ్చారు. ఈ గ్రామంలో పారిశుధ్యాభివృద్ధినిమిత్తం చాలావరకు శ్రద్ధగా పనిచేస్తున్నారు. గ్రామస్తులకు నూనెవడకడమును నేర్పుందుకు వకపాఠశాలను యేర్పరిచారు.

మద్రాసు కార్పొరేషను యునైటెడ్ లేబరర్ల యూనియను

మదరాసు, జూలై 25:—

మద్రాసు కార్పొరేషన్ లేబరర్ల జనరలుబాడీ సమావేశములో "మద్రాసుకార్పొరేషన్ వర్కర్లయూనియన్, మద్రాసు కార్పొరేషన్ లేబరర్ల యూనియన్" లను మద్రాసు కార్పొరేషన్ యునైటెడ్ లేబరుయూనియన్ లోనికి చేర్చుకొనుటకు ఏకగ్రీవముగా తీర్మానించిరి.

మద్రాసు కార్పొరేషన్ యునైటెడ్ లేబరుయూనియన్‌కు యం. కె. రెడ్డి బారిస్టర్, అధ్యక్షులుగానూ, కె. అప్పారావు, కోశాధికారి, ఉపాధ్యక్షులుగానూ, తట్టా వెంకటరాఘవాచార్యులు ప్రధాన కార్యదర్శిగానూ యెన్నుకొనబడిరి. గవర్నరుగారికి సంఘంపక్షమున సర్ విజయరాఘవాచారి అందజేసిన మెమోరాండమును సభవారు ఏకగ్రీవముగా ఆమోదించిరి.

ముసోలినీ పదభ్రష్టత

(1-వ పేజి తరువాయి)

స్థితిగతులవల్ల సంపూర్ణముగా లాభపడుటకుగాను, సిసిలీ యుద్ధము యిప్పటికంటె యెక్కువ దీక్షతో సాగింపబడును. పేదరికముగా లొంగిపోవలెనని మిత్రదేశములవారు నిర్ణయించు వరకును ఇటాలియను లంగీకరించువరకు యుద్ధము ఆపుచేయబడదు.

బడాగ్లియోతో జర్మనుల రాయబారములు

స్టాక్‌హోం, జూలై 25:—

ఫీల్డుమార్షల్ కెసెల్‌రింగు, జర్మను రాయబారి మాక్సిమిలియన్ గారలు రోములో మార్షల్ బడాగ్లియోతో రాయబారములు ఆరంభించుచున్నారని, రోము రేడియోప్రకటించిన వార్తను స్వెన్‌స్కా డాగ్ బ్లాడెట్ పత్రిక ఉల్లేఖించుచున్నది.

ఇటలీయందలి జపానీస్ రాయబారికి ముసులోనీ దర్శన మిచ్చెనని జర్మన్ ఓవర్‌సీస్ రేడియో నేటి ఉదయము తెలిపెను

రోముకు, స్టాక్‌హోముకు టెలిఫోను సంబంధములు తెగిపోయినవి.

ఫాసిస్టు పరిపాలన అంతమగునను సూచన

అటావా, జూలై 25:—

ఫాసిస్టుపరిపాలన అంతమగుటకు ముసులోనీ రాజీనామా ఉపక్రమణిక యని నేటి రాత్రి కెనడా ప్రధాని మెకెంజీగారు చెప్పిరి.

అమెరికాలో అభిప్రాయములు

ఇటలీలోని రాజకీయవ్యవహారములు చాలా విషమించుచున్నవని అమెరికా ప్రభుత్వానికి యిదివరకే తెలియును. కాని, ఆ విషయమై అధికారరీత్యా ఇంతవరకు ప్రకటింపబడలేదు. అమెరికా ప్రభుత్వమువారు ఇటలీ ప్రభుత్వపరిస్థితులను పరిశీలిస్తున్నారు. ఇటలీవ్యవహారాలు బాగా తెలిసిన ప్రతినిధులు రప్పించి ఆలోచిస్తున్నారు.

ముసులోనీ రాజీనామా జర్మనుప్రజలకు చాలానిరుత్సాహం కలుగజేస్తుంది. అక్షరాజ్యకూటం విచ్ఛిన్నమగుచున్నదనుటకిది మొదటి సూచనయైయున్నది. ముసులోనీ అధికారపరిత్యాగంవల్ల కలిగిన నూతనపరిస్థితులవల్ల యుద్ధధోరణిలో ఏవిధముగా మార్పు కలుగనలెనో అమెరికాప్రభుత్వమున్నూ రూజవెల్టున్నూ యీవరకే ఆలోచించి నిర్ణయించడం ప్రారంభించారు.

ఇటలీరాజు ఇకముందు ఏంచేస్తాడు?

ఒక అమెరికను సైనికవ్యవహారప్రముఖుడు రూటరువిలేఖరితో ఇట్లు చెప్పెను:—

ఇటలీలో జరిగిన యీ గొప్ప మార్పువల్ల ఇటలీతత్వం మారినట్లుగా కన్పిస్తోంది. ముసులోనీ అవలంబించిన వ్యవహార ధోరణి నే ఇటలీ రాజుకూడా ఇకముందు కూడా అనుసరిస్తాడని తోచుటలేదు. ప్రజలనందరిని ఇంకా స్వదేశరక్షణకై యుద్ధం చేయవలసిన దిగా కోరునని ఊహించుటకు అవకాశం లేదు. ఈ యుద్ధంతో ఇక ప్రసక్తిలేదని ఇటలీ తొలగిపోవుటకు ఇది నాందీ ప్రస్తావనగా కన్పిస్తోంది. నేడు ఇటలీలో జర్మను సేన విశేషంగాలేదు. ఇటలీలో ముసులోనీ అధికారం తొలగిపోయింది గనుక ఫాసిస్టు పక్షపు ప్రాబల్యం దుర్బలమైనది గనుక, జర్మనీతో నిమిత్తం లేకుండా, ఇటలీ దేశం ప్రత్యేకంగా సంధి చేసుకోవలెనంటే, మిత్రమండలితో సంధి చేసికోవచ్చును.

జర్మనీ-ఇటలీ వ్యవహారసంబంధములలో మార్పులు కలుగును

స్టాక్‌హోం, జూలై 25:—

స్టాక్‌హోంలోని సోషల్ డెమోక్రాటిక్ అను పత్రికకు బర్లిను విలేఖరి యిట్లు వ్రాసెను:—

ముసులోనీ రాజీనామా యిప్పుట బర్లిను అధికారులకు వింత వార్తగాలేదు. అందువల్ల ఇటలీకి జర్మనీకి ఉండే రాజకీయ వ్యవహార సంబంధములలో కొన్ని కొత్తమార్పులు జరుగనున్నవి. జర్మను ప్రభుత్వాధికారవర్గమును యీ విలేఖరి యూవిషయమై ప్రశ్నింపగా, "నేమియు చెప్పజాలను" అని జర్మను ప్రభుత్వ కార్యాలయమువారు బదులు చెప్పిరి. ముసులోనీ హిట్లరు సమావేశములలో ఉభయుల మధ్య వ్యవహారం కొంత అసంతృప్తికరంగా పరిణమించింది. అందువల్లనే ముసులోనీ రాజీనామా యివ్వవలసి వచ్చినదనియుండవచ్చును. ఇటలీకి జర్మనీకి మధ్య ఏర్పడిన అక్షరాజ్యకూటం అనేది హిట్లరుకు ముసులోనీకి మధ్యఏర్పడిన సాంతమైత్రికి ఫలితంగా ఏర్పడింది. కనుక ముసులోనీ అధికారపదవిలో నుండిపోతే ఇటలీకి, జర్మనీకి మధ్యవుండే సంబంధం మారిపోవును. ఇటాలియను సైనికవర్గమునకు మార్షలు బడాగ్లియో చాలా యిష్టుడని బర్లిను లోని ఇటాలియను ప్రముఖులు చెప్పుచున్నారు.

సీనారు బడాగ్లియో జీవిత సంగ్రహం

ముసులోనీ స్థానేనవచ్చిన సీనియరు మార్షలుఫీల్డరు బడోగ్లియోకు 73 సంవత్సరములు. ఇటాలియనుసైన్యాధికారి. ఇటలీలో ఫాసిస్టుపక్షము ఏర్పాటుచేయబడినవాటినండియు ఇతడు ముసులోనీకి ప్రతికక్షిగానే ఉంటున్నాడు. ఇతడు 1917 సం॥ నుండియు ఇటలీరాజైన విక్టరు ఎమ్మాన్యుయలుకు చాలా ఆప్తమిత్రుడుగా ఉంటున్నాడు.

1922 సంలో ముసులోనీ రోమునగరంలో ప్రవేశించి అధికారపీఠమును ఆక్రమించినప్పుడు నల్లచొక్కాల సైన్యంతో బడాగ్లియో అప్పుడు వెంటపోలేదు. "నాకు 3 పటాలములు ఇస్తే యీ మూకనంతా చెల్లాచెదరుచేస్తానని అప్పుడు రాజుతో బడాగ్లియో అన్నాడట. కాని రాజుగారికి రక్తపాతం జరగడం ఇష్టం లేకపోయింది. అందువల్ల ఆనాడు అధికారపీఠం ముసులోనీ ఆక్రమించాడు.

కొంతకాలం క్రిందటనే ఇతడు ఇటాలియను రాయబారిగా ఉన్నాడు. అతడు 1928 సంలో లిబియాకు గవర్నరుగా నియమింపబడెను. 1933 సం॥ వరకు అక్కడ గవర్నరుగా పనిచేశాడు. అబిసీనియా యుద్ధంలో మార్షల్ డిబోనో ఆక్రమించినదాకా ఇటాలియను సేనాని చురుకుగా యుద్ధం సాగించనందున అతనిస్థానే బడోగ్లియో సేనాధిపత్యంవహించి అబిసీనియా ప్రజలమీద విషవాయువులను (ఆవాలగ్యాసు) ప్రయోగించి శిబిరాలలో ఆడిస్ అబాబా నగరంలోకి ప్రవేశించాడు. అప్పుడు ఇతడ్ని అబిసీనియా గవర్నరుగా నియమించారు. 1936 సంలో ఆ పదవికి రాజీనామాయిచ్చి తిరిగి ఇటలీకి వచ్చాడు. 1937 సంలో ఇతను జర్మనీకి పంపబడెను. అచట జర్మను సేనలతో కొన్ని సమాలోచనలు చేసాడు 1937 సంలో ట్యూనిస్‌లో ఫ్రెంచిసేనలు హెచ్చింపబడి నందున ప్రక్కనున్న లిబియాలో కూడా ఇటాలియను సేనలు హెచ్చింపబడెను. ఈ కొత్తసేనలను తనిఖీ చేయుటకై బడాగ్లియోగారు లిబియాకు పంపబడిరి. అప్పటికి బడాగ్లియోకు 68 సంలు వయస్సు. పించను పుచ్చుకోవలసిన నాడే. కాని, అతనిని సేనాధిపతి పదవిలో ఇంకా కొంతకాలం ఉండవలెనని 1939 సంలో ముసులోనీ ఉంచెను. ఇటలీసైనిక శాఖాధిపతిగా ఉంచెను. 1940 సంలో జర్మనీతో ఇటలీచేరి యుద్ధంలోకి దిగినప్పుడు బడోగ్లియోగారు ఇటలీ సైన్యాలకు సర్వసేనానిగా నియమింపబడెను.

అబిసీనియా యుద్ధానంతరంవరకు బడోగ్లియోగారు ఫాసిస్టు పార్టీలో మెంబరు కానేకాదు.

జర్మనీచే ఫ్రాన్సు ఓడింపబడిన పిమ్మట ఫ్రాన్సుకు ఇటలీకి మధ్య రాసుకొనబడిన యుద్ధవిరామ పత్రపు షరతులను నిర్ణయించుటకు బడాగ్లియోగారు ఇటాలియను ప్రభుత్వ ప్రతినిధిగా నియమింపబడిరి.

గ్రీసులో ఇటలీసేనలు ఓడింపబడినప్పుడు అల్బేనియాలోని ఇటాలియను సేనకు బడాగ్లియోగారు సేనాధిపతిగా నియమింపబడిరి. కాని వారంరోజులు కాగానే ఆ పదవిని వారే వదలుకొని ఇటలీకి తిరిగివచ్చిరి. గ్రీసుమీద ఇటలీ దండెత్తడం బడాగ్లియోకుయెంతో మాత్రం ఇష్టంలేదు. 9-12-40 తేదీ ముసులోనీ ప్రభుత్వాధికారవర్గంతో తనకు సంబంధం అక్కరలేదని బడాగ్లియో పదలుకొన్నాడు. ఉత్తరాఫ్రికాలో అక్షసేనలకు అపజయ పరంపరలు కలుగుచున్నప్పుడు ముస్సులోనీతో బడాగ్లియో వివాదములు సాగించుచుండెనని అంటారు.

ఏరోజున ముసులోనీ ప్రభుత్వాధికారపీఠమును వశపరచుకొనుటకై తిరుగుబాటు సాగించెనో ఆనాటినుండియు ఇటలీరాజుకు ఇతను మిత్రుడై యుండెను. అందువల్ల అవసరమైనప్పుడు ఇతనిని ఉపయోగించుకొనుటకు రాజు నిర్ధంగానే ఉంటాడని ఇతర తటస్థరాజ్యములవారికి తెలియును.

ముసులోనీ జీవిత విశేషాలు

రోము నగరంలోని ఇటాలియను ప్రభుత్వ సేనాధిపత్యమును ఇతడు 28-10-22 తేదీని ఆక్రమించాడు. కాని ఆనాడు తన నల్లచొక్కాల పటాలం రోమునగరంలో ముందుగ ప్రవేశించిన తర్వాత మరునాడు ఇతడు రైలుమీద రోము నగరంలోకి వచ్చాడు.

అంతకుపూర్వం చాలాకాలం ముస్సులోనీ దేశబహిష్కృతుడై అజ్ఞాతవాసంలో ఉన్నాడు. అతనికి సామ్యవాదసిద్ధాంతాలు కొన్ని ఉన్నాయి. అందువల్ల జేశానికి 'దూరమై పోయినాడు. "అనంతి" అనే పత్రికను కొన్నాళ్లు నిర్వహించాడు. 1914 లో గత ఐరోపాసంగ్రామం ప్రారంభమైనప్పుడు అతడు ఇటాలియను సైన్యంలో చేరాడు. హిట్లరుమాదిరిగా సామాన్యసిపాయి పని చేశాడు. ఆనాటి ఐరోపాయుద్ధం పూర్తి అయిన 4 మాసాలకు ఇతడు మిలాను నగరంలో 40 మంది మెంబర్లతో ఫాసియోడిఆక్షాంబాటిమెంటో అనే సంఘాన్ని ఏర్పాటుచేశాడు. 1914 సంలో ఇటలీ శాసనసభలో యీ పార్టీకి 33 సభ్యత్వస్థానములు లభించాయి. చాలా ఫ్యాక్టరీలలో సమ్మెలు జరిగాయి. సేవిల్సునగరంలో ఈ పార్టీవారు సభచేసి 40 వేలమంది నల్లచొక్కాలవారు రోమునగరంలో ప్రవేశించారు. ముసులోనీ వారికి నాయకుడై తానే ప్రభుత్వాధిపతినని అధికారం స్వీకరించాడు.

1914 సంలో ఫాసిస్టులు మియాకోమాటియోటీ అనే ప్రముఖుణ్ని హత్యచేసారు. అప్పుడు ఇటాలియను శాసనసభలోని ప్రభుత్వ ప్రతికూల పక్షమువారు ఏకముఖులుగా సభలోనుంచి లేచి వెళ్లిపోయినారు. 1925 సంలో ముసులోని సర్వస్వతంత్రాధికారములను వహించి నిరంకుశినియంతయయ్యెను.

బట్టల కంట్రోలు ఆర్డరు

చేమగ్గం బట్టకు ఖద్దరుకూడ వర్తించును

నిమ్మలూరు, జూలై 21:—

కేన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికులసంఘ సాధారణ కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు:—

కంట్రోలు ఆర్డరు వ్యాప్తిగూర్చి బొంబాయిలో వున్న టెక్స్‌టైలు కమీషనరుగారికి వ్రాయగా, వారీదివరకు సమాధానము పంపియున్నారు.

"1948 ప్రతిబట్టలు, నూలు కంట్రోలు ఆర్డరు అన్ని ప్రతిబట్టలకు, నూలుకు వర్తించును గావున, చేనేత వస్త్రములకు, ఖద్దరుకు కూడ వర్తించును. ఆర్డరుకు సంబంధించిన అన్ని రిటరన్‌లు, చేనేత వస్త్రములు, ఖద్దరు వ్యాపారులు ఆయాఅధికారులకు పంపవలెను." (స్వ. వి.)

చెన్నపురి హైకోర్టు :

ప్లీడరు సనదురద్దుచేశారు

(:)

భా. ర. ని. క్రింద శిక్ష ఫలితం

(ప్రధానన్యాయమూర్తి న్యా॥ లక్ష్మణరావు, న్యా॥ హాపెల్)

చెన్నపురి, జూలై 26:—

లీగల్ ప్రాక్టిషనర్ల యాక్టుక్రింద కాలికటు ప్లీడరు శ్రీ కె. పి. వేలాయుధమీనన్ సనదును న్యాయమూర్తులు రద్దుచేయుచూ అతనిపేరును న్యాయవాదుల పట్టీనుంచి తొలగించవలసినదిగ ఉత్తర్వుచేసిరి.

మలబారు జిల్లా మేజస్ట్రేటు ఉత్తర్వుల్లంఘిస్తూ సదరు ప్లీడరు 13-8-42 తేదీన జిల్లా మేజస్ట్రేటు కార్యాలయమునకు కాంగ్రెసు జెండా చేతబట్టుకొని వచ్చి ఉపన్యసించ ప్రయత్నించెనను నేరమునకు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు భా. ర. ని. క్రింద రెండేండ్లు కఠినశిక్షను విధించెను. ఆ విధముగ వృత్తిలో గుర్తుపడత చూపెనని న్యాయమూర్తులు సనదును రద్దుచేసిరి.

సిపాయిల బిడ్డలకు విద్యాసౌకర్యములు

బ్రిటిషుఆర్మీ చట్టంప్రకారం సైన్యంలో చేర్చుకొనబడి యుద్ధరంగాలకు పోవలసిన పూలీసలవారి బిడ్డలకు భార్యలకు అన్నదమ్ములు అక్కచెల్లెండ్రు వారివాశ్రయించుకొనియున్నచో వారికిని వేదవారయినచో యీదిగువ విద్యాసౌకర్యములను ప్రభుత్వం వారొసంగిరి:—

(1) విద్యాసంస్థల న్నింటియందు జీతాలు పుచ్చుకోకుండ చదువు చెప్పుట.

(2) పుస్తకాలు కొనుక్కొనుటకు సంవత్సరానికి ప్రతి ఒక బిడ్డకు ప్రాథమిక పాఠశాలలో 5 రూపాయలు, సెకండరీస్కూల్సులో 3 వ ఫారంవరకు 10 రూపాయలు, 6 వ ఫారం వరకు 20, కాలేజీలలో ఇంటరు 40, డిగ్రీపరీక్షలకు 50, వృత్తి విద్యాలయములందు పుస్తకాలకయ్యే ఖర్చంతాను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 26:— 1-0 నం

సవరను 1-కి	(టోకు ధర)	51-8-0
సవరను 1-కి	(చిల్లర ధర)	51-12-0
పెట్లా బంగారు	(తులం)	70-12-0
గోల్డు నూసా తులము 1-కి		69-12-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	103-0-0
వెండి తులం	1-కి	1-0-9

ఇటలీలో ఫాసిస్టుప్రతికూలుల ఊరేగింపులు

న్యూయార్కు, జూలై 26:—

ఫాసి

రాయలసీమ నగరాలలో రేషనింగు

అనంతపురంలో రేషనింగు

ధర్మవరంలో లెక్కలు పూర్తియైనది

(మా విలేఖరులనడ్డనుండి)

అనంతపురం, జూలై 23:—

అనంతపురంలో రేషనింగు అమలుపరచు విషయమై 20 వ తేదీన కలెక్టరుగారి కర్నూలలో ఆసిస్టెంటుగారి అధ్యక్షతను జరిగిన సమావేశములో తీర్మానించిరి గాని రేషనింగు తేదీ ఇంకనూ నిర్ధారణగ నిర్ణయించినట్లు లేదు. అవసరమైనచో అమలుజరుపుటకు కావలసిన లెక్కల్ని వారమంతయు సేకరించి యుంచబడినవి. ధాన్యపునిలువలు కావలసిన్ని సమకూర్చుకొని పద్ధతి సక్రమముగా జరుగునని దృఢమును నమ్మకము గల్గువరకు రేషనింగు ప్రారంభించుటకు అధికారులు యోచించుచున్నారు.

